Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక




సెంబర్ 04, 2024 , పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

# ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి




◆తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం ◆ ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్,డిసెంబర్3 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునా గారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు

మిగతా 2లో...

## నేర నియంత్రణ చట్టాలు
# బలమైన ముందడుగు

- ◆ బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- ◆ భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- ◆ చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ




**చండీఘడ్,డిసెంబర్3:** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది‘ అని పేర్కొన్నారు. ‘చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని

మిగతా 2లో...

# బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

## ఏనుగుల రాకేష్‌రెడ్డి సహా 50మంది అరెస్టు

**హైదరాబాద్,డిసెంబర్3 :** బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమం వరంగల్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన అనుచరులు దాదాపు 50 మంది హనుమకొండ జిల్లా పరిధి మడికొండలోని గురుకులానికి వెళ్లారు. హాస్టల్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గులాబీ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడిచింది. అప్పటికే పోలీసులు బలగాలు అక్కడ మోహరించడం, బీఆర్ఎస్ నేతలకు, వారికి మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంటడంతో రాకేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలను మడికొండ పోలీసులు

మిగతా 2లో...




# కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసి ప్రధాని మోదీ

**చండీఘడ్,డిసెంబర్ 3 :** నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలు వలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షిం చాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు.

మిగతా 2లో...

## హైదరాబాద్ గ్లోబల్ సిటీగా
# మారుస్తాం

- ◆ హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ◆ రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- ◆ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ




**హైదరాబాద్,డిసెంబర్3 :** హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు,




మిగతా 2లో...

## లక్ష కేసులు పెట్టినా సరే
# ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 3 :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్జస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు.

మిగతా 2లో...

# ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

- ◆ కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది
- ◆ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్3:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య స్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో

మిగతా 2లో...

## పంచాయతీరాజ్ చట్టసవరణపై
# ప్రభుత్వం కసరత్తు

- ◆ రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- ◆ కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం
- ◆ త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా




**హైదరాబాద్,డిసెంబర్3 :** తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్ధతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు.

మిగతా 2లో...

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

- ◆ బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- ◆ రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- ◆ నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ◆ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



2లో

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ◆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- ◆ రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ◆ ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ◆ ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- ◆ లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- ◆ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



2లో

(మొదటి పేజీ తరువాయి)

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా

ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాద్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు.

# లక్ష కేసులు పెట్టినా సరే

నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శిం చారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు.నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం - రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు**

**ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు**

**ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన - లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# పంచాయతీరాజ్ చట్టసవరణపై

బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు,

చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమద్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.ద

## బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు 'గురుకుల బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదన్నారు. అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నడూ ఇంత నిర్బంధం చూడలేదన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గడిచిన పది నెలల కాలంలోనే మొత్తంగా 49 మంది విద్యార్థులు మరణించారని.. రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

- **బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం**
- **రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం**
- **నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం**
- **ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్3:** భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఎఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు.అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వేర్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేద్దాం

బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చక్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరాలు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం.-ూల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి.

మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

# బీసీల రాజ్యాధికారమే శ్రీకాంత్ చారికి నివాళి

- శ్రీకాంతచారి ఆశయ సాధనలో ప్రయాణిద్దాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు. మంగళవారం పెద్దపల్లి ఆర్యవైశ్య భవన్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా ఐక్య సంగం అధ్యక్షుడు భీముజు సురేందర్ నాయకత్వంలో శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ వర్ధంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణలో శ్రీకాంతచారి బలిదానం తర్వాతనే ఉద్యమం ఉధృతమై నిప్పు కనికే వలె తెలంగాణ అంతట రగిలిందని అన్నారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవిస్తే తమ జాతి ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆత్మ బలిదానానికి శ్రీకాంత్ చారి ఒడిగట్టాడని తెలిపారు. శ్రీకాంతాచారి అమరత్వానికి నిజమైన నివాళి బీసీలు రాజ్యాధికారం వైపు అడుగులు వేసిన రోజే సిద్ధిస్తుందని తెలిపారు 1200 మంది అమరులలో తొలి అమరుడైన శ్రీకాంత్ చారి ఆశయ సాధనలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతాచారి అమరత్వ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాల ద్వారా రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం సాధించాలని కోరారు. శ్రీకాంత్ చారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ పరంగా చేపట్టాలని జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంగం అధ్యక్షులు భీముజు సురేందర్ కోరారు. విశ్వబ్రాహ్మణ వర్గం వారు స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయం సాధించాలని కోరారు తెలంగాణ జిల్లాలో ఏదైనా జిల్లాకు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని బి మోజు సురేందర్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చెల్లోజు కవిత, మేడారం రాజ్యలక్ష్మి, నూతి లక్ష్మి, పెద్దపల్లి పట్టణ సంఘ అధ్యక్షులు నాగుల మల్యాల ప్రసాద్, రామగిరి చంద్రమౌళి, లక్కాపురం నరహరి, పెద్దపెల్లి మండల అధ్యక్షులు రామోజీ నరసింహ చారి, మాణిక్ అంజయ్య, బీమోజు రాజేందర్, సంపత్, రవీందర్, సదానందం, రంగు రమేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిఖిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చొరవ చూపాలి

- చారిత్రాత్మక ఘట్టాలకు నెలవు రామగిరి కోట - పర్యాటకానికి రూ.2వందల కోట్లు కేటాయించిన కేంద్రం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగిరిఖిలా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాకేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అదే సభలో రామగిరిఖిల్లా అభివృద్ధి కొరకు ప్రకటన చేయాలని కోరుతూ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, స్వయాన శ్రీరామచంద్రుడు సీతాసమేతంగా ఇక్కడ నడయాడిన ఆనవాళ్ళు ఉన్నాయని, రాములవారు స్వయంభుగా ఇక్కడ వెలిశారనడానికి చారిత్రక ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రపంచ శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యచకితులను చేసే వనమూలికలు ఈఖిల్లా సొంతమన్న ఆయన, పేరొందిన సైంటిస్టులు ఇక్కడికి వచ్చి వనమూలిక సేకరణ జరుపుతున్నారన్నారు. రామగిరిఖిల్లా అనగానే శ్రావణమాసం గుర్తుకువస్తుందన్న సురేష్ రెడ్డి, ఆ కాలంలో పర్యాటకులతో ఖిల్లా సందడిగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రామగిరిఖిలా రాష్ట్రపరిధిలోని అంశమని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి పర్యాటక శోభను పెంచాలన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి అప్పగించేలా లేఖ ఇస్తే, అక్కడి నుండే నిధులు తెప్పించి రామగిరికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేలా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆలయాలు, పర్యాటక అభివృద్ధి కొరకు రూ.2వందల కోట్లను రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి సర్కారు కేటాయించిందని సురేష్ రెడ్డి తెలిపారు. రామగిరిఖిలా అభివృద్ధి చెందితే జిల్లాకు అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హుజూరాబాద్‌లో కార్డియాలజిస్టులను నియమించండి

- హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ కు సబ్బని వెంకట్ వినతి....
- హెల్త్ మినిస్టర్ దామోదరకు సబ్బని వెంకట్ వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి, త్వరలో నియమిస్తామని హామీ



**హుజరాబాద్ డిసెంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో సమస్యలపై ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తన గళం వినిపిస్తున్నారు. ఇటీవల జమ్మికుంట సివిల్ హాస్పిటల్ ను సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వెంకట్ వాకబు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణుల కొరత, ఆవశ్యకత గురించి తెలుసుకుని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాను కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. గోల్డెన్ అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించేందుకు కార్డియలజిస్టుల అవసరముందని వివరించారు. నియోజకవర్గ పరిధిలో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరారు. తనతో ఉన్న సన్నిహిత్యం కారణంగా మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అధికారులతో మాట్లాడి గుండె వైద్య నిపుణులను నియమిస్తానని హామీ ఇచ్చారని సబ్బని వెంకట్ వెల్లడించారు. హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తూనే.. ప్రభుత్వాల పరంగా చేయాల్సిన విషయాలపై సామాజికవేత్త తన వాయిస్ వినిపిస్తున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి సైతం సబ్బని వెంకట్ ఆర్థిక సాయం చేస్తున్నారు. ప్రజా సవ చేయడానికి పదవులు అవసరం లేదు అని సబ్బని వెంకట్ ప్రజల లో ఉండడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరుల వీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం



**పెద్దపల్లి, డిసెంబర్ 03 ( ది క్రైమ్ న్యూస్ ):** తొలి, మలి, తుది దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములయ్యారని యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుందని. అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింప జేసిందన్నారు. తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా తెలంగాణ ప్రాంత విముక్తి కోసం, ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డదన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిల్లి శంకర్ బింగి రాజు కందుల సదాశివ్ సామ రాజేందర్ కోమురయ్య బండారి చంద్రయ్య కందుల అశోక్ పటేల్ మేరా శంకరయ్య కరక మోహన్ రెడ్డి మధ్యల సంజీవ్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మారం రమేష్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపెల్లిలో జరిగే యువవికాస బహిరంగ సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ శ్రేణులకు మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పిలుపు



**జమ్మికుంట డిసెంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లిలో జరగబోయే యువ వికాస భారీ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వరంలో పెద్ద ఎత్తున జన సమీకరణ విజయవంతం చేయుటకై జమ్మికుంటలో వివిధ గ్రామ నాయకులు మండలాల నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి సభను విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ శ్రేణులకు మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సాధానందం, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు లతోపటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్‌లను సన్మానించిన సీఐ లక్ష్మీనారాయణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఐదుగురు హెడ్ కానిస్టేబుల్ లను సి.ఐ లక్ష్మీనారాయణ పోలీస్ స్టేషన్ తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సి.ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పోలీస్ ఉద్యోగం అనేది అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే కీలకమైనదని మానకొండూర్ పోలీస్ స్టేషన్లో క్రమశిక్షణ, పట్టుదల, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడమే కాక అందరి మన్ననలు పొంది మెదక్ జిల్లాలోని రామాయంపేట్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లకు బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్‌లు రాచకొండ తిరుపతి, రమణారెడ్డి , ముస్తఫా, రాజయ్య, రవీందర్‌లు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండి విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మానకొండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానకొండూరులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఇ. ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖ సమగ్ర శిక్షణ తరఫున దివ్యాంగులకు అందిస్తున్న సదుపాయాలు, పథకాలు, భవిత కేంద్రం, పాఠశాలల వంటి సేవలను తెలియజేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగ బాలబాలికలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. మధుసూదనా చారి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జీవన్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.లక్ష్మణ్ బాబు, ఐ ఈ ఆర్ పి కే. ఉమారాణి, ఎస్. రాంప్రసాద్, విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బైపాస్ నిర్మాణానికి జీవో జారీ

- పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి నిధులు మంజూరు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక సహకారంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక చొరవతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి ప్రాంతానికి బైపాస్ రోడ్డు జీవో నంబర్ 912తో 82 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంగళవారం మంజూరు చేసింది. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో పెద్దపల్లి ప్రాంతానికి ట్రాఫిక్ సమస్య తీరనుంది. నిన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అలాగే ఈరోజు బైపాస్ రోడ్డు మంజూరు కావడం శుభసూచకంగా పెద్దపల్లి ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TR&B Department – Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District-Administrative Sanction -Accorded – Orders – Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (R.B) DEPARTMENT

G.O.Rt.No. 912 — Dated 03-12-2024.
Read the following

1. From the Chief Engineer (R&B) SR&CRN, Hyderabad, Lr.No.1555/DCE-R/EE-R/DEE-3/AEE/2024,dt:05-03-2024, 20.06.2024 & 13-09-2024.
2. G.O.Ms.No.110, MA&UD (ENGG)Dept, dated 23.08.2024

ORDER:

In the circumstances reported by the Chief Engineer(R&B), State Roads & CRN, Hyderabad in the reference read above, Government, after careful examination, hereby accord administrative sanction for an amount of Rs.82.00 crores (Rs. Eighty Two crores only) for the work "Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District", under MDR Plan under Head of Account: 5054-04-337-25-07-530-531, duly allotting additional grant for the financial year 2024-25, subject to inviting tenders, after obtaining encumbrance free land.

2. The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad, shall take further action in the matter accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS-X) Department vide their U.O.No.2607459/281/A1/EBS.X/2024, Dt. 16.07.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad.
Copy to:
The Director of Works & Accounts, Telangana, Hyderabad.
The PS to Secretary to Hon'ble CM.
The P.S to Minister for R&B.
The PS to Special Chief Secretary to Govt., TR&B Department.
The Finance (EBS-X) Department.
SF/SC.

//FORWARDED: BY ORDER//


SECTION OFFICER

# ఏక్‌నాథ్ షిండేకి డిప్యూటీ సీఎం పదవి.. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకారం..!




**హైదరాబాద్ :**మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబో తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## వాయిదాలు కొనసాగితే వారాంతాల్లోనూ సమావేశాలు ఉంటాయ్.. ఎంపీలను హెచ్చరించిన స్పీకర్



**హైదరాబాద్ :**పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకు ండానే ఉభయ సభలు వాయిదాలు పడుతూ వస్తున్నాయి. అయితే, మంగళవారం మాత్రం సభా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నప్పటికీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక హెచ్చరికలు చేశారు. వాయిదాల కారణంగా సభా కార్యకలాపాలకు మరింత అంతరాయం కలిగితే.. వారాంతాల్లోనూ సభను సమావేశపర్చాల్సి ఉంటుందని హెచ్చరించారు.కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లోనూ ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో లోక్‌సభలో, రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షాలు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. డిసెంబర్ 13, 14 తేదీల్లో దిగువ సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో ఎగువ సభలో రాజ్యాంగంపై చర్చ ఉంటుంది.

## ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం..



**హైదరాబాద్ :**దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచ సుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమా పక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు.అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర ్ప త మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దరా ్యప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## రైతు వద్ద రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్



**అమరావతి :** ఓ రైతు వద్ద లంచం తీసుకున్న తహసీల్దార్‌ను ఏసీబీ అదికారులు రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా ముతు కూరు తహసీల్ కార్యాలయంలో ఏసీబీ అధికా రులు మంగళవారం దాడులు నిర్వహించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు పొలం వివరాల కోసం తహసీల్దార్‌ను సంప్రది ంచాడు.అయితే తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి రూ. 20 వేల లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా అది,కా రులు వ్యూహం ప్రకారం తహసీల్ కార్యాలయంపై దాడి చేశారు. రైతు నుంచి రూ. 20 వేలు తీసుకుంటుండగా అక్కడే మాటువేసిన అధికారులు తహసీల్దార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కు న్నా రు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తహసీల్దార్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు పంపారు.

## మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యండి...

**-ఏంఎస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ**
**-ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ..**



**మొగుళ్లపల్లి :డిసెంబర్ 03,(పీపుల్స్ న్యూస్ ):**మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా ఈ సమావేశానికి మండల ఇంచార్జి అంతడుపుల సారంగపాణి అధ్యక్షత జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం ఎస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ.....సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నూతన మండల నిర్మాణం లో భాగంగా సుప్రీంకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలి,ఎస్సీల వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం మాలల రాజకీయ పలుకుబడికి తలొగ్గి ఎస్సీల వర్గీకరణనువిస్మరిస్తే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాదిగల చేతిలో రాజకీయ గుణపాఠం తప్పదాని హెచ్చరిస్తున్నాం,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన నిర్మాణంతో మరో పోరాటానికి సిద్ధం కావాలి అని మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కళ్ళేపెల్లి సాంబయ్య మాదిగ,శనిగరపు భద్రయ్య మాదిగ,రొంటాల రాజకుమార్ మాదిగ,చిట్యాల మండల ఇంచార్జి నేరెళ్ల ఓదెలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బెండకాయలను తరచూ తింటే ఇన్ని లాభాలా..? ఆశ్చర్యపోతారు..!

**హైదరాబాద్ :**బెండకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. బెండకాయలను అనేక రకాలుగా వండు కుని తింటుంటారు. బెండకాయలతో ఫ్రై లేదా పులుసు పెట్టుకో వచ్చు. వీటిని టమాటాలతోనూ కలిపి వండుకోవచ్చు. అలాగే సాంబార్‌లోనూ వీటిని వేస్తుంటారు. బెండకాయలతో చేసే మసాలా కర్రీ ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇలా చాలా మంది బెండకాయలను తరచూ తింటుంటారు. అయితే ఆరోగ్య పరంగా చెప్పాలంటే బెండకాయ మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బెండకాయను తినడం వల్ల ప్రోటీన్లు, ఫ్యాటీ యాసిడ్లు, అనేక రకాల విటమిన్లతోపాటు ఫైబర్, మినరల్స్ కూడా మనకు లభిస్తాయి.అధిక బరువు తగ్గేందుకు..మీరు ఆరోగ్యవంతమైన ఆహారాలను తీసుకోవాలని చూస్తున్నట్లయితే మీకు బెండకాయ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇది బరువును కంట్రోల్ చేస్తుంది. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీరు అధిక బరువును తగ్గాలని చూస్తున్న ట్లయితే బెండకాయను తింటే ఆ ప్రయోజనాన్ని పొందవచ్చు .ఎందుకంటే 100 గ్రాముల బెండకాయల ద్వారా సుమారుగా 33 క్యాలరీల శక్తి లభిస్తుంది. బెండకాయల్లో ఫైబర్ అధికంగా



ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అధికంగా ఆహారం తీసుకోరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.బెండకాయ విత్తనాలు.. 2021లో సైంటిస్టులు చేపట్టిన అధ్యయనం ప్రకారం బెండ కాయను తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయని తేల్చారు. అందువల్ల షుగర్ ఉన్నవారికి బెండకాయలు వరమనే చెప్పవచ్చు. వీటిని తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలలోని విత్తనాలను తీసి ఎండబెట్టి వాటిని కాఫీకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. పూర్వకా లంలో బెండకాయ విత్తనాలతో తయారు చేసిన కాఫీని తాగే వారు. ఈ కాఫీలో కెఫీన్ ఉండదు. కనుక ఇది మనకు ఆరోగ్య ప్రయో జనాలను అందిస్తుంది. ఈ కాఫీని తాగితే బెండ కాయలను తినడం వల్ల కలిగే లాభాలను పొందవచ్చు.బెండకాయలు ముందుగా ఆఫ్రికాలో పండించబడ్డాయి. అనేక వేల ఏళ్ల కిందట అక్కడ వీటిని సాగు చేశారు. తరువాత ఖండాలు దాటి బెండకాయలు ఇతర దేశాలకు వ్యాప్తి చెందాయి. వీటిని ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. ఆసియాతోపాటు అమెరి కాలోనూ విరివిగా బెండకాయలను ఉపయోగిస్తుంటారు. వేడి వాతావరణంలో బెండకాయలు ఎక్కువగా కాస్తాయి. భారత్‌లో అత్యధికంగా బెండకాయలను పండిస్తున్నారు.ఎముకల ఆరోగ్యానికి..బెండకాయల్లో విటమిన్లు సి, కె, మెగ్నిషియం, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. బెండకాయల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఈ కాయల్లోని విటమిన్ కె ఆరోగ్యకరమైన ఎముకలకు సహాయం చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా చూసుకోవచ్చు. బెండకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లోని పాలిఫినాల్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు.

# హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరు.. తెలంగాణ సర్కారు ఉత్తర్వులు

**హైదరాబాద్ :**హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. నిధులు మంజూరు చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆఫీసు నిర్వహణ, వాహనాల కొనుగోలు.. కూల్చివేతల చెల్లింపుల కోసం రూ.50 కోట్లు మంజూరు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. హైడ్రాకు నిధుల కేటాయింపుపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హైడ్రా దూకుడు..బడంగ్‌పేట కార్పొరేషన్‌లో పార్కులను ఆక్రమించిన అక్రమార్కులపై హైడ్రా కొరడా ఝులిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఒకరు కంటైనర్ ఏర్పాటు చేశారు. ఈ విషయంపై కాలనీ వాసులు రెండ్రోజుల కిందట మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు.అంతకు ముందు కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో.. హైడ్రా, పోలీస్, మున్సిపల్ ఉన్నతాధికారులతో లక్ష్మారెడ్డి మాట్లాడారు. భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునే వస్తువులను ఏర్పాటు చేశారు. కబ్జాకు గురైన పార్కు స్థలాలపై ఫిర్యాదులు అందాయని.. త్వరలో వాటిపైనా చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్స్‌పెక్టర్ స్పష్టం చేశారు.పాలాభిషేకం..హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా కాపాడిందని కాలనీ వాసులు చెబుతున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన 2



రోజుల్లోనే తమకు న్యాయం జరిగిందంటూ.. పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

# ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ.. పోలీసులకు కీలక ఆదేశాలు


**హైదరాబాద్ :**ములుగు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగి ంది. సమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. మల్ల య్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. రీ పోస్ట్‌మార్టం నిర్వహించేలా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. దీంతో నిబంధనల మేరకే నడుచుకున్నామని పోలీసులు తెలిపారు. మృతిచెందిన ఇతర మావోయిస్టుల కుటుంబ సభ్యులకు.. అభ్యంతరం ంలేకపోతే మృతదేహాలు వారికి అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 5కు వాయిదా వేసింది. అనుమా నాలున్నా యి..'ఏటూరునాగారంలో మావో యిస్టుల ఎన్‌కౌంటర్‌పై మాకు అనుమానాలు ఉన్నాయి. ఫేక్ ఎన్‌కౌంటర్లు ఎప్పటికైనా తప్పే.. గతంలో కేసీఆర్ కూడా ఎన్‌కౌంటర్లకు ఒప్పుకోలేదు. మా ఆదివాసీలను ఎక్కువగా చంపుతున్నారని.. దీనిపైన మాకు అనుమానాలు ఉన్నాయని దానిపై కోర్టులో పిటిషన్ వేశామని.. ఆదివాసి హక్కుల సంఘాలకు సంబంధించిన మిత్రులు మాకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఎట్టి పరిస్థిలో ఎన్‌కౌంటర్ ఫేక్ అయితే మాత్రం తప్పకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం



వచ్చిన తర్వాత ఇప్పటికీ 14 ఎన్‌కౌంటర్లు జరిగాయి. వాటిపై ఎవరికి అనుమానాలు ఉన్నా విచారణ చేయాల్సిన అవసరం ఉంది' అని మాజీమంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉలిక్కిపడింది. ఏకంగా ఏడుగురు మావోయిస్టులు పోలీస్ బలగాల చేతిలో హతమయ్యారు. ఆదివారం తెల్లవారకముందే.. పచ్చని అడవుల్లో తుపాకీ తూటా లు గర్జించాయి. మావోయిస్టుల శరీరాన్ని చీల్చుకుంటూ వెళ్లా యి. ఏటూరునాగారం మండలం చల్పాక పంచాయతీ పోల కమ్మ వాగు అటవీ ప్రాంతం పుల్లెల తోగు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.శనివారం సాయంత్రం 6 గంటలకు గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ కోసం పోలకమ్మ అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున 5:30 గంటల నుంచి 6:18 గంటల మధ్య పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఉదయం 7:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన విషయం బయటకు వచ్చింది. ఉదయం 10:33 గంటలకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఎన్‌కౌంటర్ జరిగిన స్థలానికి వెళ్లారు.మధ్యాహ్నం 2:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి ఎస్పీ బయటకు వచ్చి మీడియాతో మాట్లా డారు. రాత్రి 11:35 గంటలకు మావోయిస్టుల మృతదేహాలను ఏటూరునాగారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శని వారం రాత్రి వరకు ప్రత్యేక పోలీసు బలగాలు సుమారు 300 మంది అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లుగా అక్కడి ప్రజలు చెబు తున్నారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ముందే మావోయిస్టు పార్టీకి తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఈనెల 8వ తేదీ వరకు ప్రకటన విడుదల చేసింది.

# పాన్‌షాప్ వద్ద వివాదం, గట్టిగా అరవొద్దన్నందుకు కొట్టి చంపేశాడు

**హైదరాబాద్ :**హైదరాబాద్ నేరెడ్‌మెట్ పిఎస్ పరిధిలో పాన్ దుకాణం వద్ద జరిగిన చిన్నపాటి ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయాడు. పాన్ కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తి దుకాణం యజమానిని పాన్ ఇవ్వాలంటూ గట్టిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి వారించాడు. గట్టిగా అరవొద్దు అనడంతో ఆగ్రమానికి గురైన నిందితుడు అతనిపై పిడిగుద్దులు కురిపించాడు.బాధితుడు ముక్కు నుంచి





రక్తస్రావమై అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివాయకనగర్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి ఈ ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం యాదవ నగర్‌లో ఉండే బండారి రాము సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. అతనికి భార్య అనిత, ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు.రాము సోమవారం సాయంత్రం వినాయకనగర్ లోని వైన్ షాపు తాగాడు.

# గోదావరిఖని ఎన్టీపీసీ "బజార్ బంద్" సక్సెస్

- చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ
- వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి వారికి నష్ట పరిహారం చెల్లించాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** చిరు వ్యాపారులకు న్యాయం జరుగాలనీ వారికి ప్రత్యామ్నాయం చూపాలనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపు మేరకు మంగళవారం ఎన్టీపీసీ గోదావరిఖని బజారు బంద్ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బంద్ సక్సెస్ అయ్యింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బైకులపై వ్యాపార కుడళ్లో తిరుగుతూ బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ నిర్బంధ పాలన సాగుతుంది ప్రజల భయాందోళనలో బతుకుతున్నారు. అభివృద్ధి సుందరీకరణ పేరుతో 50 ఎళ్లుగా ఉంటున్న చిరువ్యారుల దుకణాలు నిరంకుశంగా కుల్చి వేస్తున్నారన్నారు. గాంధీ మార్కెట్ ఎన్టీపీసి చిరువ్యాపారుల దుకణాలు కులగోట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారేంటీలు రైతు భరోసా రైతు రుణమాఫీ 4 వేలు ఫించన్ పెంపు మహిళలు 2500 రూపాయలు తదితర హామిలను అమలు




చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మ్మోసం చేసిందని కాంగ్రెస్ ప్రజ వంచనను నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు విజయ్యోత్సవ సంబురాలు జరుపుకుంటూన్నరో ప్రజలకు తెలుపాలని ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా వంచించినందుకా మహిళలు 25 వందలు ఇవ్వనందుకు సంబురాలు జరుపుకుంటున్నారా వృద్దులకు 4 వేలు ఫించన్ ఇవ్వనందుకా సంబురాలు జరుపుకునేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు మారుతి అచ్చె వేణు చల్లా రవీందర్ రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ బొబ్బలి సతీష్ ఆర్శనపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి కుడుదుల శ్రీనివాస్ జడ్సన్ సారయ్య కొడి రామకృష్ణ వెంకన్న ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

## - జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి
## - ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లెల్ల ప్రశాంత్ మాట్లాడుతూ రేపు జిల్లా కేంద్రానికి నిరుద్యోగ విజయోత్సవ సభకు హాజరవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో బొగ్గు గని కేంద్రంగా ఉన్నటువంటి జిల్లా కేంద్రంలో మైనింగ్ యూనివర్సిటీ లేకపోవడం చాలా బాధాకరం కావున వెంటనే జిల్లా కేంద్రంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం లేక విద్యార్థినిలు మరొకర ఇబ్బందులతో చదువులను కొనసాగిస్తున్నారు




నూతన భవనం లేకపోవడం వల్ల ఈ మధ్యకాలంలో విద్యార్థినుల సంఖ్య తగ్గుముఖం పట్టింది కావున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వెంటనే ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజీని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బసంత్ నగర్ లోని ఎయిర్ పోర్ట్‌ను వెంటనే ప్రారంభించాలని జిల్లా అభివృద్ధికి తోడ్పడే విధంగా స్పష్టమైన హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల సిద్దార్థ్, అభిలాష్, అనిరు, రాజు, రాహుల్ , ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి

## - 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్3(ది క్రైమ్ న్యూస్):** కొత్తపల్లి హవేలీ నుండి వయ షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలం లోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్.ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయిన ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి, కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత ఎవరిదన్నారు, ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్



చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్, ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్, కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

## - సనాతన ధర్మాన్ని బోధించిన తొగుట పీఠాదిపతి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్3(ది క్రైమ్ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని,సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ రూపకల్పనలో బాబూ రాజేంద్రప్రసాద్ సహకారం ప్రశంసనీయమైనది

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** మంగళవారం డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాబు రాజేంద్రప్రసాద్ కు నివాళు లర్పిస్తూ... స్వాతంత్ర్య పోరాటానికి ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా నిలిచిన బాబూ రాజేంద్రప్రసాద్ గాంధేయవాదే కాకుండా గొప్ప మానవతావాదని, గాంధీజీ సిద్ధాంతాలను నమ్మి ఆచరిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీతో కలిసి నడిచిన ఏకైక వ్యక్తిగా, అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బాబూ రాజేంద్ర ప్రసాద్ గొప్ప మేధావే కాక రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఎన్నికవడం అత్యంత అరుదైన విషయమని కొనియాడుతూ, ఆయన మేథస్సు, ఆదర్శవంతమైన జీవితం ఎందరినో ప్రభావితులను చేయడమే కాకుండా రాజ్యాంగ రూపకల్పనలో బాబు రాజేంద్రప్రసాద్ అందించిన సహకారం ప్రశంసనీయమైనదని పేర్కొంటూ, నిరాడంబరత, నిబద్ధత కలిగిన బాబు రాజేంద్రప్రసాద్ యువతకు ఆదర్శం కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కొమ్మన అరుణను పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల మరణించిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మన వెంకట దుర్గా ప్రసాద్ (కొమ్మన చిన్న బాబు) సతీమణి ఐద్వా సీనియర్ నాయకురాలు కొమ్మన అరుణను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. మంగళవారం వైరాలోని వారి ఇంటికి వచ్చిన నున్నా నాగేశ్వరరావు కొమ్మన చిన్న బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భార్య కొమ్మన అరుణ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొమ్మన చిన్న బాబు మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మెరుగు సత్యనారాయణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మానర్సింహారావు, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, రూరల్ మండల కమిటీ సభ్యులు తూముసుధాకర్,అమరనేనికృష్ణ,దేశభక్తినిలక్ష్మీతులసితదితరులు పాల్గొన్నారు.

# సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి




**సుల్తానాబాద్, డిసెంబర్03 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి.డిసెంబర్1,2 తేదీలలో కామారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానానికి హైదరాబాద్ వాసి ఫోటో కెమెరా బహుకరణ..

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ప్రైమార్క్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన బీ సాంబశివరావు ఆదివారం శ్రీశైలం దేవస్థానానికి ఫోటో కెమెరా అందజేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్, శ్రీ స్వామి వార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ శర్మ, ప్రజాసంబంధాల అధికారి టీ శ్రీనివాసరావు సమక్షంలో ఈ కెమెరాను దేవస్థానానికి అందజేశారు. ఈ కెమెరా, లెన్సుల విలువ సుమారు రూ. 5.92 లక్షలు ఉంటుందని దాతలు పేర్కొన్నారు. అనంతరం దాతలకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు

**• ఇచ్చిన హామీలను అమలు చేస్తాం • అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన • పత్తిపాక రిజర్వాయర్‌పై స్పష్టమైన ప్రకటన • పెద్దపల్లిలో యువవికాస విజయోత్సవ సభను విజయవంతం చేయాలి • ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డిసెంబర్ 4 వ తేది బుధవారం రోజున యువశక్తి యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్కాక్ సింగ్ రాజు ఠాకూర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్-4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ..

**- మహిళా సంఘ సభ్యులకు చెక్కుల పంపిణీ - మునిసిపల్ కార్మికులకు ఘన సన్మానం**





**జమ్మికుంట డిసెంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మునిసిపాలిటి అధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్స వాలలో భాగంగా అర్బన్ డే కార్యక్రమం సందర్బంగా మంగళవారం ర్యాలి నిర్వహించారు. ముందుగా మునిసిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పాత మునిసిపల్ కార్యాలయం నుండి సుమారు 650 మంది సంఘ సభ్యులు, మునిసిపల్ సిబ్బందితో కలిసి పట్టణ పురవీదుల గుండా సువర్ణ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, వారిని అభినందించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ పి శ్రీధర్, మునిసిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ అయాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 139 మునిసిపాలిటిలలో ఎక్కడ చేయలేని కార్యక్రమాలు పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్, ఈ ఎస్ ఐ కార్డుల పంపిణి, హెల్త్ కార్డుల పంపిణి వంటి ఎన్నో కార్యక్రమాలు జమ్మికుంట మునిసిపాలిటి నిర్వహిస్తుందని అయన అన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే పట్టణ ప్రజల ఆరోగ్యం అని ఉద్దేశంతో ఈహెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో పారిశుధ్య కార్మికులు వెన్నుపూస లాంటివారని, వారు లేకపోతే పట్టణ అభివృద్ధి జరగదని వారు అన్నారు. ఈ కార్యక్రమలో ఐఎం.ఏ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ అధ్వర్యంలో 14 మంది వైద్యులతో హెల్త్ క్యాంపు నిర్వహించగా, కార్మికులు, సంఘ సభ్యులు ఆర్థో, ఫిజిషేయన్, సర్జన్ లకు చెందినా వైద్యులు పరీక్షించి, పరిక్షలునిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 12 మంది కార్మికులకు, 4 వాటర్ సప్లై వర్కర్స్, 5 సంఘ సభ్యులకు, ఇద్దరు వార్డ్ ఆఫీసర్లకు, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, కంప్యూటర్ ఆపరేటర్ కుమార్, ఇద్దరు బిల్ కల్లెక్టర్లకు, టౌన్ ప్లానింగ్ చైన్మెన్, ఇద్దరు అటెండర్లకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ దేశిని స్వప్న కోటి, మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, జూనియర్ ఎకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డీ, హెల్త్ అసిస్టంట్ మహేష్, సీనియర్ అస్సిస్టంట్ భాస్కర్, వాణి, ఇంచార్జ్ టి.ఎం.సి. మానస, ఎన్విరాన్మేంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మునిసిపల్ కౌన్సిలేర్లు, సిఎల్ అర్పిలు, అర్పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



## రైతును రాజుగా చేయాలన్నదే

# కాంగ్రెస్ లక్ష్యం

**- రైతు ఖాతాల్లోకి బోనస్ డబ్బులు**

**- సన్న వడ్లకి బోనస్లు రైతుల్లో ఆనందం**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** రామగిరి మండలంలోని రామయ్య పల్లి గ్రామంలోని రైతులు బావు, సది కౌలు చేసి పండించిన 25 ఎకారల సన్న వడ్లు కు మొత్తం మూడు లక్షల 75 వేల బోనస్ అందులో రెండు లక్షల, 30వేలు బోనాస్ అకౌంట్ లో జామకావడం జరిగింది. అదే విధంగా శెంకెషి మల్లయ్య మూడు లక్షలు, లక్ష రుణమాఫీ కూడా కావడం వల్ల మొఖంలో ఆనందం ను పంచుకున్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా ఇచ్చిన మాట ఒకటి ఒకటి గా నిలబెట్టు కుంటుంది అనడానికి నిదర్శనమని రామయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం క్వింటలూకి రూ..500 బోనాస్ డబ్బులు రైతు ఖాతాలోకి జమ కావడంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామయ్య పల్లి గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, బుధవారం పేట్ మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బావు కత్తెరసాల, పుదారి శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,ఆడెపు శంకర్, కచ్చకాయల కిష్టమూర్తి,ఆరెల్లి మహేందర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి



**సుల్తానాబాద్,డిసెంబర్ 03(ది క్రైమ్ న్యూస్):** కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్.ఎస్.హెల్త్ సుపర్ వైజర్ రోజా అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంతోపాటు కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీల వద్దవాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల వచ్చే వ్యాధుల పట్ల కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాలుష్యం వల్ల అనేక రోగాల బారిన కార్మికులు పడుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలుష్యం వల్ల శ్వాస కోస వ్యాధులతో పాటు దగ్గు, ఆస్తమా లాంటి రోగాలు వస్తాయని, ప్రతిరోజు తప్పనిసరిగా కార్మికులు బెల్లం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కోసంగ్రామాలలోఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్‌వెంకట్‌రెడ్డి,ఏఎన్ఎంకవిత,ఆశలావణ్యసహాపలువురుపాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి వినతి పత్రాన్ని అందజేసి కార్మికుల సమస్యలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు పెంచిన వెయ్యి రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటీలో అమలు చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ పాలకవర్గం ఏళ్ల తరబడి కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టల కూలీల డబ్బులు ఇవ్వలేదని అలాగే ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్టు రిస్టులో విలీనం చేయాలని మున్సిపల్ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తదితర డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, మున్సిపల్ నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, గడిపెల్లి మల్లేష్, పోచమ్మ, భాగ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

## - నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం
## - రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్‌తో స్పష్టం
## - ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం
## - భారీగా తరలిరావాలని కార్యకర్తలకు, యువకులకు ప్రణవ్ పిలుపు

**జమ్మికుంట డిసెంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** నేడు జరిగే పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు, రైతులు, కార్మికులు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని, ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే సుమారు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,పెద్దపల్లి సాక్షిగా బుధవారం నాడు తొమ్మిది వేల మందికి నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని,పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని, దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, రైతుల మీద ప్రేమతో 54 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తంచేశారు.



# ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుని పండితుల ఆశీర్వాదం తీసుకున్నా ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు...

**కరీంనగర్ టౌన్, డిసెంబర్3(ది క్రైమ్ న్యూస్):** వేములవాడ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరై మద్దతు కోరిన ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలతో సమావేశమై ప్రైవేట్ విద్యాసంస్థల సంరక్షణ చట్టానికి కృషి చేస్తానన్నారు. 22 ఏళ్లుగా ట్రస్మా సంఘాన్ని స్థాపించి ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఉన్న దాదాపు 272 మండలాలు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకున్న అన్నారు. ప్రజా సమస్యలు తెలిసినవాడిగా పట్టభద్ర సమస్యలపై అవగాహన ఉన్నవాడిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా నాయకుడిలా కాదు సేవకుడినై వస్తున్నా అన్నారు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. వేలకోట్ల సంపాదనకో లేక సంపాదించింది



కాపాడడానికి రావట్లేదని ప్రజా శ్రేయస్సు కొరకు పట్టభద్రుల సేవ కొరకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వివిధ మండలలోని 1000మంది పాఠశాలల యాజమానులు ఉపాధ్యాయులు రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా తస్మా ట్రెజరీ మండల చిరంజీవి, రవిచంద్రరావు నరాల దేవేందర్, బిక్కుర్తి అరుణాద్రి, సన్నిధి వెంకటకృష్ణ, అనంత రెడ్డి, పర్శరాములు, దాసరి శ్రీనివాస్, మనోజ్, చందు ప్రసాద్, పండుగ రమేష్‌లు పాల్గొన్నారు.



# మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

## - ప్రజా సంఘాల డిమాండ్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** పెద్దపల్లి జిల్లా ముఖ్యమంత్రి పర్యటన ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేదని ఈ జిల్లాకు మొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా మంథని నియోజకవర్గానికి 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను మంజూరు చేయాలని అలాగే బీఈడీ, పీజీ కాలేజీని ఏర్పాటు చేయాలని,అలాగే మంథని నియోజక వర్గానికి మెడికల్ కాలేజీని మంజూరు చేయాలని నర్సింగ్, వెటర్నరీ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లా ఏర్పాటుచేసిన తరుణంలో మంథని నియోజకవర్గంలో ఇక్కడ ఉన్నటువంటి ముఖ్యమైన కార్యాలయాలను తీసుకపోవడం జరిగింది వాటిని వెంటనే తిరిగి మంథని కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంథని ఆర్టీసీ డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత అభివృద్ధి కోసం మంథని కేంద్రంగా చిన్న మధ్య తరగతి పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగాన్ని నిర్మూలించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన చెరువులు కుంటలు కాపాడడం కోసం హైడ్రాను తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్య ,వైద్య, ఉపాధి రంగాల్లో ఐటీ పరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. ఇట్టి అంశాలలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యాకస జిల్లా నాయకులు బావు రవి ఉన్నారు.



# రామగిరిలో దివ్యాంగుల దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించ గలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ అల్వా ఎడిసన్, హెలేన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధరకాల సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యమంలో రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి,గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత, ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాపాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న అయ్యప్ప దీక్షాపరుడు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన ఒడ్నాల శ్రీనివాస్ 19 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్ష తీసుకుంటూ శబరిమలైకి మహాపాదయాత్ర చేయాలన్న సంకల్పంతో గత 45 రోజుల క్రితం కరీంనగర్ నుండి శబరిమలైకి బయలుదేరి సుమారు1400 కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర చేసి సోమవారం స్వగ్రామం చెంజర్లకు చేరుకున్నాడు. శ్రీనివాస్ మాలదారణలో మహాపాద యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలోని తోటి అయ్యప్ప దీక్షాపరులు శ్రీనివాస్ ను పూలమాలలతో సత్కరించి ఆశీర్వాదం తీసుకొన్నారు. అనంతరం అయ్యప్ప నామస్మరణతో, పాటలతో నృత్యం చేస్తూ దీక్షా పరులు శ్రీనివాస్ తో కలిసి ఆనందోత్సాహంగా గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం

## - పాలకుర్తి మండల మహిళా అధ్యక్షురాలుగా పడాల వనిత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం మహిళా అధ్యక్షురాలుగా పడాల వనితను జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ నియామక ఉత్తర్వులు అందజేశారు. బీసీల సమస్యల పట్ల సరైన అవగాహన సంఘం పట్ల చిత్తశుద్ధి గల పడాల వనితను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సూచన మేరకు ఈ నియామకం చేసినట్లు బొద్దుల అరుణ తెలిపారు. నా యొక్క నియామకానికి సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు వింజమూరి సురేష్, బీసీ నాయకురాళ్లు శైలజ, మోనిక, లత, హేమరణి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పలువురు మిత్రులు తోటి డ్రైవర్లు అందజేశారు.మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు అరెల్లి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.నిరుపేద కుటుంబమైన సతీష్ కుటుంబానికి కన్నాల గ్రామానికి చెందిన అతని మిత్రులు 21000 వేల రూపాయలు సి- ఫై కంపెనీ అతని తోటి డ్రైవర్లు 50వేల రూపాయలు జమ చేసి సతీష్ కూతురు నిత్యశ్రీ కి మంథని పోస్ట్ ఆఫీస్ లో మొత్తం 71 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. జమ చేసిన డిపాజిట్ పత్రాలను పెద్దపెల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి తోకల మల్లేష్,లు డిపాజిట్ చేసిన పత్రాలను అరెల్లి సతీష్ భార్య నందినికి మంగళవారం రోజు అందజేయడం జరిగింది. అరెల్లి సతీష్ మిత్రులు, తోటి డ్రైవర్ల లు ఫిక్స్ డిపాజిట్ చేసినందుకు అరెల్లి సతీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి రూ. 82 కోట్లు మంజూరు

## - జీఓ విడుదల చేసిన ప్రభుత్వం

**రామగిరి(పెద్దపల్లి) డిసెంబర్ 03:** పెద్దపల్లి పట్టణం లో బైపాస్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ ప్రత్యేక కృషితో బైపాస్ రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించింది. ఈమేరకు జీఓ నెం.912 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట నుండి పెద్దకల్వల మీదుగా బైపాస్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బైపాస్ పూర్తయితే పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ తక్కువ కానుంది. ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు - టియుడబ్ల్యుజె- ఐజెయు ఆధ్వర్యంలో మంత్రికి వినతి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. టియుడబ్లుజె- ఐజెయు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, రూ 10 ఆరోగ్య భీమా, ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ, ప్రెస్ క్లబ్ లకు ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తూ, ప్రెస్ భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. జర్నలిస్టుల సమస్యలను పెద్దపల్లిలో జరిగే సభలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గుడ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు. అశోక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, పవన్ రెడ్డి, సతీష్ రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ

## చేసిన పోలీస్ కమిషనర్ మొహంతి అభిషేక్ ..



**జమ్మికుంట డిసెంబర్ 3 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందు పరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసు కోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ట్రైనీ ఐ.పి.ఎస్. వసుంధర యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి, ఎస్సై ఆరోగ్యం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# శబరిమల మహా పాదయాత్రికునికి ఘన స్వాగతం

## - మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొట్ల ప్రసాద్ యాదవ్ అయ్యప్ప మాల ధరించి 48 రోజులపాటు సుమారు 1550 కిలోమీటర్లు మహా పాదయాత్ర ద్వారా అయ్యప్పను దర్శించుకుని వచ్చిన సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో బేగంపేట స్థానిక పెట్రోల్ పంప్ వద్ద అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తొట్ల ప్రసాద్ యాదవ్ కి ఘన స్వాగతం పలికారు. పెట్రోల్ పంపు వద్ద తొట్ల ప్రసాద్ యాదవ్ కు పూల వర్షంతో స్వాగతం పలికి శాలువలతో సత్కరించి, జ్ఞాపకాలు అందజేశారు. పెట్రోల్ పంపు వద్ద నుండి తొట్ల ప్రసాద్ యాదవ్ స్వగృహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప దీక్షపరులకు దీక్ష ఏర్పాటు చేశారు. యువతలో భక్తి భావం పెంపొందించేందుకు తొట్ల ప్రసాద్ చెపట్టిన మహా పాదయాత్ర పూర్తి నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రాస్ట్ చైర్మన్ యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని తొట్ల ప్రసాద్ యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్పభక్తులు,గ్రామస్తులుమరియుతదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులానికి న్యాయం చేకూర్చాలి

### - బైండ్ల భవనీయ సంఘం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఏకసభ్య కమిషన్ ను కలిసి వినతి పత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారిని కలిసి బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి మరియు రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియయజేస్తూ కమిషన్ ముందు జమిడీక మరియు సుతి వాయిద్యాలతో బైండ్ల పూజారులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి యాదగిరి, ఏర్పుల ఎల్లయ్య, మరియు చిన్నపాక శంకర్ గార్ల చేత కళా ప్రదర్శన ఇప్పించారు. కమిషన్ ఆ కళా ప్రదర్శనను నిషితంగా పరిశీలించి వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందుపరుస్తమన్నారు. సుమారు గంటకు పైగా కమిషన్ ముందు రాష్ట్ర కమిటీ బైండ్ల కులం వెనుకబాటుతనం గురించి చర్చించారు. ఏకాసారుప్యత కలిగిన సమూహాలైన గ్రామదేవతల పూజారులు బైండ్ల, పంబాల, కొలుపుల ద్యావతి, అసాదుల మరియు పోతారాజులను ఎస్సీ- ఏ జాబితాలో చేర్చి 7 శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ముందు విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు మరియు రాష్ట్ర కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదున మహా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం.. కొత్త సీఎం ఫడ్నవీస్..

**మహారాష్ట్ర:** మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరన్న విషయమై సస్పెన్స్ వీడిపోనున్నది. బుధవారం బీజేపీఎల్పీ పక్ష సమావేశంలో పార్టీ నేతను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను కేంద్ర పరిశీలకులుగా బీజేపీ నాయకత్వం ప్రకటించింది. కొత్త సీఎం ఎవరన్న విషయం వెల్లడించకున్నా.. బీజేపీ సీనియర్ నేత ఒకరు మాత్రం తదుపరి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అని చెప్పారు. ఈ నెల ఐదో తేదీన ముంబైలోని ఆజాద్ మైదాన్ లో కొత్త సీఎం ప్రమాణం చేస్తారని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ తదితరులు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి 288 స్థానాలకు 230 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీకి 132, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేనకు 57, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు వచ్చాయి. మరోవైపు బీజేపీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావాంకులే.. ప్రమాణ స్వీకార ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మంగళవారం రాత్రి 7.30 గంటలకు అహ్మదాబాద్ నుంచి విమానంలో ముంబైకి చేరుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

## -పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలుమచు ప్రభాకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 4 న బుధవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పెద్దపెల్లి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ఆర్యవైశ్య సంఘం యువకులు... మహిళలు,.. నాయకులు.. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నల్లమాసు ప్రభాకర్ , జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి అలాగే కమాన్ పూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కోలేటి సురేష్ లు పిలుపునిచ్చారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ , మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనే ఈ సభలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీధర్ బాబు నాయకత్వంలో సభనువిజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభలో వివిధ పరీక్షల్లో ఎంపికైన 9,000 మంది అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సభకు ఆర్యవైశ్య యువకులు, మహిళలు, నాయకులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సమస్యల వినతికి సీఎంతో అవకాశం కల్పించాలి

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచుల జెఏసి ఇంచార్జి అక్కెనపల్లి కరుణాకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 03:** తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని తాజా మాజీ సర్పంచుల జెఏసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి అక్కెనపల్లి కరుణాకర్ కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షునిగా కన్నవెన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొండా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా నూనె కుమార్, కార్యదర్శిగా కొండవెన ఓదెలును ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తూ, సర్పంచుల ఉద్యమాన్ని అనిచివేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు నేడు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటనలో సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరాజన్న సిరిసిల్ల జేఏసీ జిల్లాప్రధానకార్యదర్శి తుమ్మ అంజయ్య, సలహాదారులు కిందే గంగాధర్, జిల్లా కార్యదర్శి ఉన్నల లక్ష్మణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహేందర్,పెద్దపెల్లి జిల్లాలో ఎరుకల తిరుపతమ్మ-రవి, నీలం సరిత-శ్రీనివాస్, తాటికొండ శంకర్, కరెంగుల సుధాకర్, కనవేన కొమురయ్య, రొడ్డ మమత-శ్రీనివాస్, ఎర్రం సదానందం,గాదంస్రవంతి-శ్రీనివాస్,సిద్ధరాజయ్య,అలుగువెల్లిస్వరూప-వీరారెడ్డి పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ..





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** తాళంవేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి బంగారం, వెండి, నగదును చోరీ చేశారు. ఈ ఘటన నాగేపల్లి లో చోటుచేసుకుంది.రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో వావిలాల. రాజేందర్ గృహంలో మంగళవారం దొంగతనం జరిగింది. మణుగూరు లో ఈపీ ఆపరేటర్ గా చేస్తున్న రాజేందర్ సతీమణి సాధన, ఆయన తల్లి సమ్మక్క గత మూడు రోజుల క్రితం గోదావరిఖనిలోని తల్లి గారి ఇంటికి వెళ్లడం జరిగింది. అదే అరసుగా తీసుకున్న దొంగలు ఇంటి తాళాన్ని పగులగొట్టి ఇంట్లో చొరబడి బీరువాలోనుంచివెండిపట్ట గొలుసులు, అరతులం బంగారం, బంగారు కమ్మలు, రూ.30వేలు నగదును దొంగలించారు. బాధితులు రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ప్రటిష్ట బందోబస్తు

## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** ముఖ్యమంత్రి గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేత పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు-07, అదనపు ఎస్పీ లు-03, డి.ఎస్.పి ఏసిపి లు - 15, సిఐ లు-.48, లు ు124, మహిళా ఎస్ఐ లు ు15, ఏ ఎస్ ఐ హెచ్ సి లు -316., కానిస్టేబుల్ లు - 846, హెచ్ జి లు -384 మంది, క్యూ ఆర్టి మెంబెర్స్ ు70, స్పెషల్ పార్టీ లు - 10 పోలీసు అధికారులు సిబ్బందితోలి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల, రుప్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి.ఎస్.పి/ఏసిపి లు ఇంచార్జ్ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. సిపి



తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుద్యోగ విజయోత్సవ సభలో యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఈ సభలో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ మాట్లాడుతూ గతంలో రాష్ట్ర రాజదాని హైదరాబాద్ సరూర్ నగర్ లో ఏర్పాటు చేసిన సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయిలో తెలంగాణ నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలు ఏవీ అమలు కాలేదు అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే అంతవరకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసినప్పటికీ స్పష్టంగా ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో అనేది ఇప్పటివరకు వివరాలు బహిర్గతం చేయలేదు కాబట్టి వెంటనే ఆ పోస్టుల ఖాళీల వివరాలు వెల్లడించాలి. ఏడాదికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు కానీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తానన్నారు కానీ ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేయలేదు అదేవిధంగా యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు కానీ కాలేదు. కాబట్టి ఇప్పటికైనా రేపు నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన యూత్



డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని వారికి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చంద్రగిరి కృష్ణ కుమార్, ఉపాధ్యక్షులు గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే సిజి టిఎంఎస్ఈ లక్ష్యం

## -సిజి టిఎంఎస్సీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం ఎస్ ఆర్ కె మూర్తి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతతో పాటు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా క్రెడిట్ గారంటీ పండు ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ పనిచేస్తుందని, సి జి టి ఎం ఎస్ సి, అసిస్టెంట్, జనరల్ మేనేజర్ (బాంబే) ఎం ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు, క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని పట్టణంలోని రెడ్డి ఫంక్షన్లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ లను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి పల్లి రామచందర్ సూచన మేరకు, గోదావరిఖని పట్టణంలో యువతకు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు, ఎస్సీ ఎస్టీ యువతతో పాటు మహిళలు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారని వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక ఆర్థికపరమైన స్కీముల వల్ల కలిగే లబ్ధిని




ఆశావాహులకు వివరించడం జరుగుతుందన్నారు రుణం మంజూరి కోసం విధివిధానాలను పరిశీలించిన తర్వాత, ఐదు కోట్ల రూపాయల వరకు వివిధ బ్యాంకుల నుండి, రుణం ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు, ఇది నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతకు మహిళలకు గొప్ప అవకాశమని అన్నారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు, ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు వస్తున్నప్పటికీ వాటి పట్ల అవగాహన లేకపోవడం వల్ల, నిరుద్యోగ ఎస్సీ ఎస్టీలు లబ్ధి పొందలేక పోతున్నారన్నారు, బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి వారిని ఆర్థిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తున్నట్టు వెల్లడించారు, మాదిగ లాయర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, జూపాక వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎస్.వి దశరథ్, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేష్, స్కిల్ ఇండియా ఎన్జీవో నిర్వహకులు మస్తాన్ ఖాన్, (తాజ్), ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, కార్పొరేటర్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# చిన్న పిల్లలతో డ్యాన్స్‌లు, స్టెప్పులు వేయించిన అల్ఫోర్స్ విద్య సంస్థలపైన చర్యలు తీసుకోవాలి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్3(ది క్రైమ్ న్యూస్):** ఒక ప్రైవేట్ కార్యక్రమంలో స్కూల్, కాలేజి పిల్లలలో డాన్స్ లు స్టెప్పులు చేయించి వ్యక్తిగత ప్రచారం చేయించిన అల్ఫోర్స్ విద్యా సంస్థలు యాజమాన్యం పైన చర్యలు తీసుకోవలని జిల్లా విద్యా అధికారికి బిసి కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల ఒకటవ తారీకు ఆదివారం రోజున అల్వార్స్ విద్యాసంస్థల చైర్మన్ తన రాజకీయ రంగప్రవేశం సందర్భంగా స్థానిక ఎస్.ఆర్.ఆర్ కాలేజి మైదానంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ స్కూల్, కాలేజ్ హాస్టల్ పిల్లలతో వారి తల్లిదండ్రుల అనుమతి లేకుండా రాజకీయ వేదిక పైన డ్యాన్స్ లు స్టెప్స్ చేయిచండం పూర్తిగా బలాల హక్కులను కాల రాయడమే అవుతుందని బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.తన విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులతో తన వ్యక్తిగతమైన ప్రచారం చేయించుకోవడం అంతేకాక చైర్మెన్ పేరు మీద రూపొందించిన ఎన్నికల ప్రచారం యొక్క పాటల మీద డ్యాన్స్ లు చేయించడం ఇది పూర్తిగా బాలల హక్కులను హరించడమే. ముక్కు పచ్చులారని పిల్లలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చేయించాడం చదువుకునే విద్యార్థులకు టార్గెట్ పెట్టి మరి ఓటర్ నామోదు చెయ్యాలని షరతులు విధించాడం అంటే ఇది పూర్తిగా బాలల హక్కుల చట్టాన్ని ఉల్లంగించమే అవుతుంది. నూతనంగా రాజకీయలకు వచ్చే వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కాని ఇతని రాజకీయ రంగ ప్రవేశంలోనే బాలల హక్కులను హరించడంతో మొదలు అయింది.కార్పోరేట్ విద్యాసంస్థ అని పేరు చెప్పుకొని అల్ఫోర్స్ యాజమన్యం ప్రైమరీ చదువుకునే పిల్లల దగ్గరనే లక్షల రూపాయలు ఫీజుల రూపంలో డబ్బులు వసులు చేస్తు పిల్లలను ఇలా మానసికంగా మరియు శారీరకంగా హింసించి రాజకీయమైన ప్రయోజనలు పొందుతున్న పిల్లల హక్కులకు విరుద్ధం. వారు రాజకీయాల్లోకి రావలనుకునే వారు ఆదివారం సెలవుదినం అయినప్పటికి ఇలా విద్యార్థులను రాజకీయ మైన కార్యక్రమంలో వేదిక మీద డాన్సులు చేయించి విద్యార్థుల మానసిక స్థితిలో అటాలు అడుకోని పైశాచిక ఆనందం పొందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం పైన సమగ్రమైన విచారన జరిపి దీనికి బాధ్యులైన వారందరి పైన చట్టు వరమైన చర్యలు తీసుకోవలని కరీంనగర్ జిల్లా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక పక్షవ డిమాండ్ చేస్తున్నాం వారు చర్యలు తీసుకోకపోతే ఈ విషయాన్ని చిల్డ్రన్స్ వెల్ఫేర్ కమీషన్ దృష్టికి తీసుకుపోతం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 03:** రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ కే .గౌస్ పాషా కుటుంబానికి తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు, రామగిరి మండల బిసి సెల్ అధ్యక్షులు బండారి సదానందం,గ్రామ శాఖ అధ్యక్షులు తొగరి చంద్రయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ తొట్ల మధునయ్య, మాజీ వార్డ్ మెంబర్ పొట్ల శ్రీనివాస్, కాంగ్రెసు పార్టీ సినియర్ నాయకులు గొర్రె నరేష్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డురి శ్రీకాంత్, గీరవేన రాములు యాదవ్, అడ్డూరి ప్రవీణ్ ,తాంద్ర ప్రవీణ్, రామిళ్ల రాజేందర్, పులి సాయి,గాజు రఘుపతి, ఈర్ల పవన్, అక్కపాక రమేష్, కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పట్టణ కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం లేక ఆయా గ్రామాల నుంచి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వారు తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు, మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేరుతో పిహెచ్సి వైద్యులు కాలయాపన చేయటం అవసరమగు మందులను అందుబాటులో ఉంచకుండా బయట కొనుక్కోమని రోగులకు చెప్పడం లాంటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని నాయకులు చెప్పుకుంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిటల్ కు సంబంధించిన స్టాఫ్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అవకాశాలు ప్రజలకు దక్కకపోవడం సరికాదని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు 100 పడకల హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రంగయ్య అన్నారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి నవీన్ తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యాపారం

## సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలనునే వారికి గుడ్ న్యూస్..

# ఆ బ్యాంకుల్లో ప్రత్యేక లోన్లు



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్‌లో రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ లేదా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రవేశపెట్టారు. అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పౌరులపై ఎలాంటి ఆర్థిక ఒత్తిడి లేదని హామీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలకు, అత్యంత ప్రయోజనకరమైన బ్యాంకు రుణాలకు గణనీయమైన రాయితీలను అందిస్తుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లక్ష్యం రూ 78,000 సబ్సిడీలు. నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించే గృహాలకు మరియు 3 కేడబ్ల్యూ కంటే పెద్ద పెద్ద సిస్టమ్‌లకు ఇది వర్తిస్తుంది. 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లకు కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ల వరకు ప్యానెళ్లకు రూ.18,000 సబ్సిడీని పొందేందుకు అర్హత ఉంటుంది. అయితే గృహాలు 3 కేడబ్ల్యూ సామర్థ్యం వరకు రెసిడెన్షియల్ ఆర్‌టీఎస్ సిస్టమ్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి 7 శాతం కంటే తక్కువ రేట్లతో, ఎటువంటి అనుషంగిక అవసరాలు లేకుండా తక్కువ-వడ్డీ రుణ ఉత్పత్తులను ఇప్పటికే పొందవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ సౌర పైకప్పు వ్యవస్థను స్థాపించడానికి లోన్ అందిస్తుంది. ఎంఎన్ఆర్ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల అంచనాలను పూర్తి చేసిన తర్వాత చెల్లింపు నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు జారీ చేస్తారు. రుణం మొత్తాన్ని, రుణగ్రహీత మార్జిన్‌ను చెల్లించడానికి రుణగ్రహీత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను సూచించడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షలుగా ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్‌కు లోన్ అందిస్తుంది. చెల్లింపు నేరుగా విక్రేతకు లేదా ఈపీసీ కాంట్రాక్ట్ యజమానికి చేస్తారు. బ్రాంచ్ విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్‌కు సరఫరా ఆర్డర్‌ను ఇస్తుంది. ఇన్‌స్టాలేషన్, రుణగ్రహీత నుంచి సంతృప్తి పత్రాన్ని స్వీకరించిన తర్వాత మాత్రమే చెల్లింపు చేయాలి. ఎంఎన్ఆర్ఈ రెగ్యులేషన్ ప్రకారం అవసరమైన సాధ్యత అంచనాలను ఇన్‌స్టాల్ చేసి సమర్పించిన తర్వాత నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లింపు ఇవ్వాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షల వరకూ లోన్లు ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ 10 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. ఎంఎన్ఆర్ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల మూల్యాంకనాలను దాఖలు చేసిన వెంటనే రుణగ్రహీతకు సంబంధించిన సహకారంతో సహా రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ కోసం రుణ మొత్తం విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లిస్తారు. రుణగ్రహీత లేదా విక్రేత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను పేర్కొనడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షలుగా ఉంటుంది. కెనరా బ్యాంక్3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని, ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు లోన్ ఇస్తుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని , ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు అందిస్తుంది.

## రైలు ఎక్కే ముందు ఈ ఒక్క యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి..



ప్రపంచంలో అతిపెద్ద రైల్వే వ్యవస్థలో ఇండియన్ రైల్వే 4వ స్థానంలో ఉంటుంది. ఇండియన్ రైల్వేస్ ద్వారా ప్రతీ రోజూ ఏకంగా 2.5 కోట్ల మంది ప్రయాణిస్తుంటారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభాతో సమానం. దేశవ్యాప్తంగా ప్రతీరోజూ కోట్లాది మంది ప్రజలను ఒకచోటు నుంచి మరో చోటుకి ప్రయాణికులను, వస్తువులను ఇండియన్ రైల్వే చేరవేస్తుంది. వేలాది మందికి ఉపాధి సైతం కల్పిస్తున్నారు. తక్కువ ధరలో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం కూడా ఉండడంతో ఎక్కువ మంది రైల్వేలను ఆశ్రయిస్తుంటారు. ఇక రైళ్లలో ప్రయాణించే సమయంలో కొన్ని సమస్యలు కూడా ఎదురవుతుంటాయి. అయితే మనలో కొందరు ఈ సమస్యలను చూసి చూడనట్లు వదిలేస్తాం. మరికొందరు మాత్రం ఫిర్యాదు చేసి ఆ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తారు. అయితే మరికొందరు మాత్రం ఫిర్యాదు చేయాలని ఉన్నా ఎలా చేయలో తెలియక వదిలేస్తుంటారు. అయితే ఈ సమస్య పరిష్కారానికి ఇండియన్ రైల్వే ఓ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మీకు తెలుసా.? నిజానికి ఈ యాప్ ఎప్పుడో అందుబాటులో ఉన్నా మనలో చాలా మంది తెలియదు. రైలు ఎక్కే ముందు ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు ప్రయాణ సమయంలో మీరు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొన్నా, రైల్వే సేవల్లో ఏవైనా లోపం ఉన్నా వెంటనే మొబైల్ యాప్‌తోనే ఫిర్యాదు చేయొచ్చు. ఈ యాప్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. రైల్ మదద్ పేరుతో ఈ యాప్‌ను ఇండియన్ రైల్వే అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. రైల్వే ప్రయాణంలో మీకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు. సమస్యకు సంబంధించిన ఫొటోలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చు. మీ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసిన వెంటనే అధికారులు మీ ఫిర్యాదును స్వీకరించి, కొన్ని గంటల్లోనే సమస్య పరిష్కారానికి మార్గం చూపుతారు. ఇకపై ఎప్పుడు రైల్వే ప్రయాణం చేయాలనుకున్న వెంటనే ఈ యాప్‌ను డౌల్‌లోడ్ చేయండి.

## భారీగా పెరగనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు.. కారణమిదే..!

పర్యావరణ పరిరక్షణ, పెట్రోలు వాడకం తగ్గించడం, సహజ వనరుల రక్షణ కోసం ఈ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆ వాహనాలను కొనుగోలు చేసిన వారికి సబ్సిడీ అందజేస్తుంది. ఇందుకోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా కేటాయింపులు చేపట్టింది. ఆధునిక ఫీచర్లు, అందమైన లుక్ తో ఆకట్టుకుంటున్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఇదిలా ఉండగా, త్వరలో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు పెరిగనున్నాయి. కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా వివిధ కంపెనీలు అనేక ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. కొనుగోలుదారులకు వివిధ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. నెలవారీ వాయిదాల పద్ధతిలో కూడా అందజేస్తున్నాయి. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 70 నుంచి వంద కిలోమీటర్ల మైలేజీ ఇస్తున్న ఈ వాహనాలకు మార్కెట్లో డిమాండ్ కూడా భారీగా ఉంది.

## ఆదాయపు పన్ను చట్టంలో ఆ సెక్షన్లతో బోలెడంత రక్షణ..

# ఆదాయపు పన్ను ఆదా చేసుకోండిలా..!




ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్ను చెల్లింపుదారులు తమ పన్నులను తగ్గించుకోవడానికి వివిధ పద్ధతులను అన్వేషిస్తున్నారు. భారతదేశంలోని ఆదాయపు పన్ను చట్టాలు మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి అనేక మార్గాలను అందిస్తాయి. అయినప్పటికీ జాతీయ పెన్షన్ ప్లాన్‌లు, జీవిత బీమా, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లు పెట్టుబడుల కోసం సెక్షన్ 80సీ ద్వారా అందించబడిన రూ. 1.5 లక్షల మినహాయింపు గురించి చాలా మంది పన్ను చెల్లింపుదారులకు తెలుసు మరియు ఉపయోగించుకుంటారు. అయితే చాలా మంది పన్ను ఆదా చేసే అవకాశాలన్నింటినీ ఉపయోగించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తారు. అదనపు ప్రత్యామ్నాయాల గురించి మాకు తెలియకపోవడంతో చాలా మంది నష్టపోతారు. అందువల్ల ఆదాయపు పన్నును ఆదా చేసే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ల గురించి తెలుసుకుందాం. సెక్షన్ 80 సీసీడీ జాతీయ పెన్షన్ పథకాలకు (ఎన్‌పీఎస్) విరాళాలు పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ సెక్షన్ కింద మినహాయింపు పరిమితి రూ. 50,000. ఇది సెక్షన్ 80సీ కింద అనుమతించబడిన రూ. 1,50,000 మొత్తం తగ్గింపు పరిమితి అదనంగా వస్తుంది. సెక్షన్ 80డీ ఆరోగ్య బీమా ప్రీమియంలు, వైద్య ఖర్చులు పన్ను మినహాయింపులుగా క్లెయిమ్ చేయవచ్చు. పన్ను చెల్లింపుదారుల వయస్సు, రకాన్ని బట్టి మినహాయింపు పరిమితులు రూ. 25,000, రూ. 50,000, రూ. 75,000 లేదా రూ. 1 లక్ష వరకూ ఉంటాయి. సెక్షన్ 80డీడీ వైకల్యాలున్న మీపై ఆధారపడిన వారి సంరక్షణ, రికవరీపై చెల్లించే ఖర్చుల కోసం, మీకు పన్ను మినహాయింపులకు అర్హత ఉంటుంది. 40 శాతం నుంచి 80 శాతం వైకల్యం ఉన్నవారికి మినహాయింపు పరిమితి రూ. 75,000గా ఉంది. 80 శాతం కంటే ఎక్కువ బలహీనత ఉన్నవారికి ఇది రూ. 1,25,000 వరకూ ఉంది. సెక్షన్ 80 డీడీబీ నిర్దిష్ట వ్యాధుల కారణంగా తమకు లేదా వారి కుటుంబాలకు వైద్య ఖర్చులు చేసే పన్ను చెల్లింపుదారులు పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేయడానికి అర్హత ఉంటుంది. మినహాయింపు పరిమితి రూ. 40,000, వృద్ధుల విషయంలో ఇది రూ. 10,00,000 వరకూ ఉంటుంది. సెక్షన్ 80 ఈ విద్యా రుణాలపై చెల్లించే వడ్డీ పన్నుల నుండి మినహాయింపునిస్తారు. పన్ను చెల్లింపుదారు, వారి జీవిత భాగస్వామి, వారి పిల్లలు లేదా చెల్లింపుదారు చట్టబద్ధమైన సంరక్షకుడిగా ఉన్న విద్యార్థి ఉన్నత విద్య కోసం తీసుకున్న రుణాలు మినహాయింపుకు అర్హులు. దీనికి మినహాయింపులపై గరిష్ట పరిమితి లేదు. అయితే కొన్ని అవసరాలు తప్పనిసరిగా నెరవేర్చబడాలి. సెక్షన్ 80 ఈఈ నిబంధన మొదటిసారి గృహ కొనుగోలుదారులకు పన్నుల నుంచి మినహాయింపులను అందిస్తుంది. ఈ మొత్తం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం గృహ రుణ వడ్డీ చెల్లింపు కోసం అనుమతించబడిన గరిష్టంగా రూ. 2 లక్షలకు మించి ఉంది. మినహాయింపు పరిమితి రూ. 50,000గా ఉంది. సెక్షన్ 80 జీ పన్ను చెల్లింపుదారులు గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలకు అందించిన విరాళాలను తీసివేయవచ్చు. ఈ నిబంధన వ్యక్తులు, కంపెనీలను వర్తిస్తుంది. బ్యాంక్ బదిలీలతో సహా డిజిటల్ పద్ధతుల కోసం తీసేసిన విరాళాల మొత్తానికి గరిష్ట పరిమితి లేదు. అయినప్పటికీ, నగదు విరాళాలపై వార్షిక పరిమితి రూ. 2000గా ఉంది. సెక్షన్ 80 జీజీ వ్యక్తులు తమ గృహాలకు చెల్లించే అద్దెకు తగ్గింపునకు అర్హత ఉంటుంది. కార్మికుడికి వారు నివసించే లేదా పని చేసే ప్రాంతంలో నివాస స్థలం లేకుంటే, వారి యజమాని నుంచి హెచ్ఆర్ఏ పొందకపోతే ఈ మినహాయింపు అందుబాటులో ఉంటుంది. మినహాయింపు పరిమితి కొన్ని అవసరాలకు లోబడి ఉంటుంది. సెక్షన్ 80 జీజీఏ వ్యక్తులు, కార్పొరేషన్‌లు శాస్త్రీయ అధ్యయనాలు లేదా గ్రామీణాభివృద్ధిలో పాలుపంచుకున్న సంస్థలకు ఇచ్చే విరాళాలను తీసివేయవచ్చు. గుర్తింపు పొందిన సంస్థ లేదా సమూహానికి విరాళం ఇవ్వాలి. తగ్గింపు పరిమితి మొత్తం అందించిన మొత్తం లేదా రూ. 10,000, ఏది తక్కువ అయితే అది ఉంటుంది. సెక్షన్ 80 జీజీబీ భారతదేశంలో రాజకీయ పార్టీలు లేదా ఎలక్టోరల్ ట్రస్టులకు ఇచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు ఉంటుంది. దీనికి తగ్గింపులపై గరిష్ట పరిమితి లేదు.

## గృహ రుణాలు తీసుకునే వారికి ఆ బ్యాంక్ శుభవార్త.. భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు



ప్రతి వ్యక్తికి జీవితంలో సొంతిల్లు కట్టుకోవడం అనేది ఒక పెద్ద మైలురాయిగా ఉంటుంది. ఇల్లు కొనాలనే కలను సాధించాలనుకునే వారి కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) కీలక చర్యలు తీసుకుంది. బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల గృహ రుణాలపై తక్కువ వడ్డీ రేటును ప్రకటించింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణాలపై 0.15 శాతం వడ్డీ రేటును తగ్గిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం 8.45 శాతం ఉన్న వడ్డీ రేటును ప్రస్తుతం 8.3 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ తగ్గింపు నిర్ణయం గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ తగ్గింపును గురించి వివరాలను తెలుసుకుందాం. బ్యాంకు ఆఫ్ ఇండియా అందించే గృహ రుణాల పథకం ఈ నెలాఖరు వరకు అమలులో ఉంటుంది. అలాగే ఈ బ్యాంకు తాజాగా ప్రాసెసింగ్ రుసుములు కూడా మాఫీ చేస్తుంది. ముఖ్యంగా ఇతర బ్యాంకులకు పోటీనిచ్చేలా 8.3 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకుల్లో కనీస రేటు 8.4 శాతంగా ఉంది. సోలార్ ప్యానెల్స్‌పై ఆఫర్లు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లకు 7 శాతం ప్రత్యేక వడ్డీ రేటు సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని, ప్రాసెసింగ్ రుసుమును కూడా మినహాయిస్తున్నట్లు బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్న వ్యక్తులు గరిష్టంగా 120 నెలల రీపేమెంట్ వ్యవధితో ప్రాజెక్ట్ వ్యయంలో 95 శాతం వరకు ఫైనాన్స్ పొందవచ్చు. అలాగే రుణ ప్యాకేజీ ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయంతో కూడా వస్తుంది. బ్యాంకు ఆఫ్ ఇండియా గృహ కొనుగోలు దారులకు సౌకర్యవంతమైన, సమగ్రమైన ఆర్థిక సహాయ వ్యవస్థను అందిస్తుంది. గృహ నిర్మాణం, పునర్నిర్మాణం మరియు ఫర్నిచర్ ఖర్చులను కవర్ చేయడంతో పాటు హోమ్ లోన్ ఆఫర్ సంప్రదాయ ఫైనాన్సింగ్‌కు మించి దాని పరిధిని విస్తరించింది. గృహ రుణాలకు వర్తించే అదే వడ్డీ రేటుతో రూ. 10 లక్షల వరకు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడం బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యంగా పెట్టుకుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## వ్యాపారం కోసం రుణం కావాలా.? ఎలాంటి గ్యారెంటీ లేకుండానే..

వ్యాపారం చేయాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. ఉద్యోగం చేస్తున్న ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రోజు వ్యాపారం మొదలుపెట్టాలని ఆశతో ఉంటారు. అయితే ఆర్థికంగా ఇబ్బందులు వ్యాపారానికి కావాల్సిన నిధులు లేకపోవడంతో వెనుకడుగు వేస్తుంటారు. లోన్ కోసం చూస్తుంటారు. అయితే బ్యాంకులు వసూలు చేసే అధిక వడ్డీకి భయపడి కూడా వెనుకడుడు వేస్తుంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వారి కోసమే ఓ మంచి పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2015లో పీఎం ముద్ర యోజన పేరుతో ఓ పథాకన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకంతో వ్యాపారం చేయాలనుకునే వారికి రూ. 50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు రుణం పొందొచ్చు. ఈ రుణం తీసుకునేందుకు ఏ విధమైన సెక్యూరిటీ లేదా కొల్లాటెరల్ సెక్యూరిటీ అవసరం లేదు. ఎలాంటి షరతులు లేకుండానే రుణం పొందే అవకాశం కల్పించారు. ముద్ర యోజన లోన్‌ను మొత్తం మూడు కేటగిరీల్లో ఇస్తారు.ఇందులో మొదటిది శిషు లోన్. ఈ కేటగిరీలో రూ.50 వేల వరకు రుణాన్ని అందిస్తారు. రెండోది కిశోర్ లోన్ ఇందులో రూ. 5లక్షల వరకు రుణం ఇస్తారు. ఇక మూడోది తరుణ్ లోన్ ఇందులో రూ. 10లక్షల వరకు రుణాన్ని అందిస్తారు. లోన్ కేటగిరీ అనేది వ్యాపారంపై ఆధారపడి ఉంటుంది. ఇక ముద్రలోన్ యోజనకు దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా దరఖాస్తుదారుడు భారత పౌరుడై ఉండాలి. అలాగే అంతకు ముందు ఎలాంటి బ్యాంక్ డీఫాల్ట్ హిస్టరీ ఉండకూడదు. దరఖాస్తు దారుడు వయసు కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలి. ఈ రుణం పొందడానికి ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు అవసరం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత తిరిగి రుణాన్ని ఏడాదినుంచి5ఏళ్లు వరకు తిరిగి చెల్లించవచ్చు.ఒకవేళ5ఏళ్లలో తిరిగి చెల్లించకపోతే మరికొంత కాలం కూడా పొడిగించుకోవచ్చు. ఇక లోన్ పొందడానికి ఆధార్ కార్డు, పాన్ కార్డు బిజినెస్ అడ్రస్ ప్రూఫ్, ఐటీ రిటర్న్లు కాపీ, సెల్ఫ్ ట్యాక్స్ రిటర్న్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అవసరం ఉంటాయి. పూర్తి వివరాలు, లోన్ దరఖాస్తు చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్‌ను చెక్ చేయండి.

## పాన్ కార్డ్ లేకపోతే ఏయే పనులు నిలిచిపోతాయి..?

పాన్ కార్డ్ రోజువారీ జీవితంలో చాలా ముఖ్యమైనది. ఇది ఒక ముఖ్యమైన పత్రం. అనేక లావాదేవీలకు పాన్ అవసరం. పాన్ కార్డు తప్పనిసరి. నిర్దిష్ట పరిమితి తర్వాత లావాదేవీలకు పాన్ కార్డ్ అవసరం. మీరు పెద్ద మొత్తాలకు పాన్ కార్డ్ అందించకపోతే, మీ లావాదేవీ ఆగిపోవచ్చు. పాన్ పూర్తి చేస్తే తప్ప తదుపరి ప్రాసెసింగ్ పూర్తి కాదు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ దీని కోసం కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించింది. పాన్ కార్డ్ పౌరులకు ఆదాయపు పన్ను ఖాతాను అందిస్తుంది. ఇది 10-అంకెల ఆల్ఫాన్యూమరిక్ ప్రత్యేక కోడ్‌ని కలిగి ఉంటుంది. మీరు పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసినప్పుడు మీకు లామినేటెడ్ ప్లాస్టిక్ కార్డ్‌పై ముద్రించిన ప్రత్యేకమైన 10-అంకెల గుర్తింపు సంఖ్య అందుకుంటారు. ఏ ఇద్దరు పన్ను చెల్లింపుదారులకు ఒకే పాన్ కార్డ్ నంబర్ ఉండదు. అనేక పనులకు పాన్ కార్డ్ చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీల కోసం పాన్ ఎక్కువగా ఉపయోగిస్తుంటాము. ఇందుకోసం పాన్ కార్డు తప్పనిసరి ద్విచక్ర వాహనాలు కాకుండా ఇతర వాహనాల అమ్మకం లేదా కొనుగోలు కోసం సహకార ఖాతాలో టర్మ్ పొదుపు కోసం, నిర్ణీత కాలానికి బ్యాంకు పొదుపు ఖాతాలకు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసినప్పుడు నియంత్రిత బ్రోకర్లు, సంస్థలు, ఏజెంట్ల నుండి డీమ్యాట్ ఖాతా తెరవడానికి హోటల్ లేదా రెస్టారెంట్‌లో రూ. 50,000 కంటే ఎక్కువ మొత్తం బిల్లును చెల్లించడానికి తప్పనిసరి విదేశీ ప్రయాణం, విదేశీ కరెన్సీ కొనుగోలు కోసం రూ.50,000 కంటే ఎక్కువ మొత్తం లావాదేవీ ఉంటే మ్యూచువల్ ఫండ్ పథకంలో యూనిట్ కొనుగోలు కోసం రూ. 50,000 కంటే ఎక్కువ ఖర్చు నుండి బాండ్లను కొనుగోలు చేయడానికి రూ. 50,000 లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం కో-ఆపరేటివ్ బ్యాంక్‌తో సహా మరే ఇతర బ్యాంకులోనైనా ఒకే రోజులో 50,000 వేల లావాదేవీలు బ్యాంక్ డ్రాఫ్ట్ లేదా ఇతర లావాదేవీల కోసం ఒక రోజులో రూ. 50,000 కంటే ఎక్కువ నగదు 50,000 లేదా ఒక ఆర్థిక సంవత్సరంలో ఏదైనా బ్యాంకింగ్ కంపెనీ, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, కో-ఆపరేటివ్ బ్యాంక్, పోస్టాఫీసులో మొత్తం రూ. 5 లక్షలు ఉన్నప్పుడు ఆర్థిక సంవత్సరంలో రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం, షేర్ల కొనుగోలు, అమ్మకం కోసం రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు ఏదైనా స్థిరాస్తి అమ్మకం లేదా కొనుగోలు కోసం 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ

## మీ పీఎఫ్‌పై వడ్డీ ఎంత వస్తుందో తెలుసా? వడ్డీ రాబడిపై కీలక విషయాలివే




ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఉండే పదవీ విరమణ పొదుపు పథకం. ఇది అన్ని కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ రంగ కార్మికులకు అందుబాటులో ఉంటుంది. ప్రతి నెల, ఒక ఉద్యోగి వారి ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 12 శాతాన్ని ఈపీఎఫ్ పొదుపులకు అందజేస్తారు. అంతే మొత్తంగా యజమాని కూడా సహకారం అందిస్తారు. అయితే ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వడ్డీ రేటును ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఏటా ప్రకటిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈఫీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పరిధిలోకి వచ్చే సంస్థల్లో నియమించిన ఉద్యోగుల కోసం ఈపీఎఫ్ ఒక పొదుపు పథకంగా పనిచేస్తుంది. ఈపీఎఫ్ స్కీమ్‌కు అనుగుణంగా ఉద్యోగి, యజమాని ఇద్దరూ ఈ పథకానికి సమాన విరాళాలు అందించాలి. పదవీ విరమణ తర్వాత ఉద్యోగి వారి సొంత విరాళాలు, యజమానికి సంబంధించిన విరాళాలు, రెండు మొత్తాలపై పెరిగిన వడ్డీతో కూడిన మొత్తం చెల్లింపును అందుకుంటారు. వడ్డీ లెక్కింపు ఇలా ఈపీఎఫ్ వడ్డీని నెలవారీగా కలుపుతారు. అంటే ఒక నిర్దిష్ట నెలలో సంపాదించిన వడ్డీ అసలు మొత్తానికి జోడిస్తారు. తదుపరి నెల వడ్డీ ఈ అధిక మొత్తంపై లెక్కిస్తారు. అయితే వడ్డీ మీ ఈపీఎఫ్ ఖాతాలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఆర్థిక సంవత్సరం మార్చి 31న జమ చేస్తారు. నెలవారీ వడ్డీ రేటును పొందడానికి వార్షిక వడ్డీ రేటు (8.25 శాతం)ని 12తో భాగించాలి. (ఇది దాదాపు 0.67%). ప్రతి నెల, మీ నెలవారీ సహకారాన్ని మునుపటి నెల ముగింపు బ్యాలెన్స్‌కి జోడించాలి. కొత్త బ్యాలెన్స్‌ని నెలవారీ వడ్డీ రేటుతో గుణించాలి. ఆ నెలలో సంపాదించిన వడ్డీని లెక్కించాలి. నెలకు ముగింపు బ్యాలెన్స్‌ని పొందడానికి కొత్త బ్యాలెన్స్‌కు పొందిన వడ్డీని జోడించాలి. ఉదాహరణకు మొదటి నెల ప్రారంభ సహకారం రూ. 10,000 అని అనుకుందాం, ఎటువంటి వడ్డీ లేకుండా. తదుపరి నెలలో తాజా సహకారం కారణంగా ప్రారంభ బ్యాలెన్స్ రెట్టింపు అవుతుంది. అందువల్ల లెక్కింపు రూ. 20,000గా పరిగణిస్తారు. ఆర్జించిన వడ్డీ రూ. 137.5 (20000 8.25 శాతం)/12, రూ. 137కి పూర్తి అవుతుంది. ఈ ప్రక్రియ ప్రతి తదుపరి నెలకు పునరావృతమవుతుంది. ఇలా సంవత్సరం చివరిలో అన్ని నెలవారీ బ్యాలెన్స్‌లను సంగ్రహించడం ద్వారా పొందిన చివరి వార్షిక వడ్డీ మొత్తం లెక్కిస్తారు. ఈ విధానం మీకు సాధారణ ఆలోచనను అందించినప్పటికీ వాస్తవ గణనలో కొన్ని వైవిధ్యాలు ఉంటాయి. మరింత ఖచ్చితమైన గణన కోసం మీరు ఈపీఎఫ్ఓ ??ఆన్‌లైన్ సేవలను ఉపయోగించవచ్చు లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించవచ్చు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

### ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

# ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సోంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

# మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

బుధవారం,
డిసెంబర్ 04, 2024
Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక



# పుష్ప 3 కూడా వచ్చేస్తుంది.. అల్లు అర్జున్ టీం అఫీషియల్ టైటిల్ ఇదే

పాన్ ఇండియా మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసిన తెలుగు ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది అల్లు అర్జున్ నటించిన పుష్ప ఈ చిత్రం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో ప్రాంఛైజీగా వస్తోండగా.. ఇప్పటికే పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. తాజాగా పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే సీక్వెల్ విడుదలకు ముందే పుష్ప 3పై ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. మీరు మీ




హీరోను నాకోసం ఇంకో మూడేళ్లు ఇవ్వగలిగే అవకాశముందా..? అని అడగండి. ఉందంటే ఆ తర్వాత పుష్ప 3 చేస్తానంటూ ఇప్పటికే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ చేశాడు సుకుమార్. ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది బన్నీ టీం. ట్రీక్వెల్ పుష్ప 3 ది ర్యాంపేజ్ టైటిల్‌తో రాబోతుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టూడియోలో సుకుమార్ టీం బ్యాక్ డ్రాప్‌లో స్క్రీన్‌పై టైటిల్ లుక్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. సీక్వెల్ ఎండింగ్‌లో పుష్ప 3 టీజర్ కూడా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

# మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు.. పవన్ కల్యాణ్ నయా ఫొటోషూట్ చాలా స్పెషల్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి పొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ




మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఇళయరాజాతో రజినీకాంత్.. జైలర్ 2 వర్క్‌మోడ్




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ చేయబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవా ఇక జైలర్ 2 చిత్రీకరణలో కూడా పాల్గొనబోతున్నాడు. తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమో రాబోతుందని తెలిసిందే.

ఈ నేపథ్యంలో రజినీకాంత్ ఇళయరాజాతో కలిసి దిగిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా ప్రోమో షూట్ కోసం ఈవీపీ ఫిలిం సిటీకి వెళ్తుండగా ఈ ఫొటో దిగారు. బర్త్ డేన కూలీ న్యూ లుక్ పోస్టర్ కూడా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్,రావాల్సి ఉంది.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో మెగా హీరో వరుణ్ తేజ్

కొండగట్టు అంజన్న ఆలయాన్ని మెగా హీరో వరుణ్ తేజ్ సందర్శించారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వరుణ్ తేజ్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని వరుణ్ తేజ్ తెలిపారు. కాగా, వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన చిత్రం



మట్కా (%మీఖ్ఝ%). పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. థియేటర్స్‌లోకి వచ్చి నెలరోజులు కూడా కాకుండానే ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 స్ట్రీమింగ్ కానుంది.


# ఐదేళ్ల నుంచి ఒకే హీరోయిన్ : పుష్ప 2 ది రూల్ ఈవెంట్‌లో అల్లు అర్జున్




టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు మేకర్స్. ఈవెంట్‌లో అల్లు అర్జున్ శ్రీవల్లిగా నటించిన రష్మిక మందన్నా గురించి మాట్లాడిన మాటలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి. ఈ సినిమా గురించి చెప్పాలంటే శ్రీవల్లి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. గత ఐదేళ్ల నుంచి నేను పనిచేస్తున్న ఒకే ఒక హీరోయిన్ రష్మిక మందన్నా. నాకు ఈ అమ్మాయి తప్ప వేరే హీరోయిన్‌తో పనిచేసే అవకాశం లేకుండా పోయింది. అమ్మాయిలకు ప్రాముఖ్యత ఇవ్వడం చాలా ముఖ్యం.. మీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. రెండు రోజులు పీలింగ్స్ సాంగ్ షూట్ చేస్తున్నాం. మీరు నమ్మరు. దాదాపు రాత్రి 2 గంటలకు ప్యాకప్ అయితే.. మళ్లీ ఉదయాన్ని 8 గంటలకు సెట్‌కు రావాలి. నేనన్నా 8:50కి సెట్స్‌కు వచ్చా.. కానీ రష్మిక మాత్రం 8:30 గంటలకే సెట్‌కు వచ్చేసింది. రెండు రోజులు కంటిన్యూగా షూట్ చేస్తే.. మూడో రోజు చెన్నై ఫంక్షన్‌లో ఆగి చూసినప్పుడు తన కండ్లంతా ఎర్రగా అయి పడుకోలేదు. వ్యక్తిగతంగా ఫీలయితే తప్ప ఏ ప్రొఫెషనల్ కూడా డే అండ్ నైట్ అంతలా కష్టపడరు. సినిమా కోసం రష్మిక ఐదేళ్లు పడ్డ కష్టం ఒక ఎత్తు.. చివరి 30 రోజులు మరొక ఎత్తు.

# పుష్ప-2 సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టులో విచారణ.. కీలక వ్యాఖ్యలు చేసిన న్యాయమూర్తి..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబోలో వస్తున్న మూవీ పుష్ప-2. ఈ నెల 5న విడుదల కానున్నది. ఈ క్రమంలో సినిమా టికెట్ల ధరలను నిర్మాతలు భారీగా పెంచారు. పుష్ప-2 మూవీ సినిమా టికెట్ల ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలవగా.. న్యాయస్థానం విచారణ జరిపింది. బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టికెట్‌కు రూ.800 వసూలు చేస్తున్నారన్న పిటిషనర్ కోర్టుకు తెలిపారు. మొదటి 15 రోజులు సైతం అధికంగా ధరలు వసూలు చేస్తున్నారన్నారు. అయితే, భారీ బడ్జెట్ వల్ల టికెట్ ధరలు పెంచాల్సి వచ్చిందన్న నిర్మాత తరఫు లాయర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వమే ధరల పెంపునకు అనుమతించింది కదా? అని పిటిషనర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. టికెట్ల రేట్ల పెంపుతో అభిమానులపై భారం పడుతుందన్న పిటిషనర్ తరఫు న్యాయవాది.. పెంచిన రేట్లను ఛారిటీలకు, సీఎం, పీఎం సహాయ నిధికి వెళ్లట్లేదన్నారు. పెంచిన రేట్లతో నిర్మాత లబ్ధి పొందుతున్నాడని పిటిషనర్ పేర్కొన్నారు. థియేటర్లలో టికెట్ ధరల కంటే తినుబండారాలు అధికంగా విక్రయిస్తున్నారనరి న్యాయమూర్తి పేర్కొన్నారు. పాప్‌కార్న్, నీళ్లు బాటిళ్లనే అధిక ధరలకు విక్రయిస్తున్నారని న్యాయమూర్తి గుర్తు చేశారు. బెనిఫిట్ షో, అభిమాన సంఘాలకేనన్న నిర్మాతల తరఫు న్యాయవాది.. అభిమాన సంఘాలకు రేట్లు పెంచినట్లుగా వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరిన నిర్మాత తరఫు న్యాయవాది కోరారు.




# శివాజీ మహారాజ్‌గా కాంతార హీరో.. రిషబ్ శెట్టి స్టన్నింగ్ లుక్ వైరల్




కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.